జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, జూన్ 11, 2026 పేజీలు :8







ఉదండాపూర్ నిర్వాసితులకు 2 నెలల్లో

# పరిహారం పూర్తి చేయాలి

– పాలమూరు ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస పనులపై ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ సమీక్ష





# తొలకరికే తొందరొద్దు!

పంట ఎంపికలో అప్రమత్తత అవసరం
'ఎల్‌నినో' ప్రభావంతో వానలు తగ్గే అవకాశం
పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు

ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో వర్షాలు తగ్గే అవకాశం ఉండడంతో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. తొలి వర్షాలకే విత్తనాలు వేయకుండా, భూమిలోని వేడి తగ్గి 60 నుంచి 75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు వేయడం అనుకూలంగా ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్వరగా దిగుబడులు వచ్చే రకాలు, తక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

పంట మార్పిడి, సేంద్రీయ ఎరువుల వినియోగం, వరికొయ్యలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో అవగాహన పెంచుతున్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా ఆరుతడి, నీటి ఆధారిత పంటలను సమతుల్యంగా సాగుచేయడం ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉపయుక్తంగా ఉంటుందని వ్యవసాయ నిపుణులు భావిస్తున్నారు. బోరునీటి వసతి ఉన్న రైతులు నీటి లభ్యతను బట్టి మొక్కజొన్న, వరి సాగు చేయ్యాల్సి ఉంటుంది. వరిసాగులో స్వల్పకాలిక వంగడాలను సాగుచేయడం ద్వారా ప్రమాదాలను కొంతవరకు తగ్గించవచ్చని సూచిస్తున్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



పేదవారికి సంక్షేమ పథకాలు
అందించడమే ప్రజా పాలన

## ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ జూన్ 10 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్బిదారుల సమీక్ష కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా లబ్ధిదారులు హాజరుకాగా. మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలకు ప్రజలకు ప్రభుత్వము అందిస్తున్నటువంటి ప్రజాసంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందనితెలియజేశారు,అందులో భాగంగా బుధవారం రోజు కొల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీకి సంబంధించినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో

# ఉదండాపూర్ నిర్వాసితులకు 2 నెలల్లో పరిహారం పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలన్నింటినీ పరిష్కరించి, రాబోయే రెండు నెలల్లోగా పెండింగ్ పరిహార ప్యాకేజీ చెల్లింపులన్నింటినీ పూర్తి చేయాలని భూ సేకరణ పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్అండ్ఆర్) కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదండాపూర్, కోయిల్‌సాగర్, కల్వకుర్తి (ఎంజీకేఎల్ఐఎస్), రాజీవ్ భీమా ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస పనులపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, ల్యాండ్ సర్వే, విద్యుత్, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పురోగతి, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ అనుసంధాన టన్నెల్ భూసేకరణ అంశాలపై కమిషనర్ ఆరా తీశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉదండాపూర్, వల్లూర్ గ్రామాలతో పాటు రేగడిపట్టి, చిన్నగుట్ట, తుమ్మలకుంట, శ్యామగడ్డ, ఒంటిగుడిసె, పోలేపల్లి తండాలు ముంపునకు గురవుతున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 1,890 మంది నిర్వాసితుల ఖాతాల్లో పరిహార నిధులు జమ చేశామని, మిగిలిన అర్హులకు అవార్డులు జారీ చేసి త్వరలోనే పరిహారం అందజేస్తామని ఆర్అండ్ఆర్ అడ్మినిస్ట్రేటివ్ ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఉదండాపూర్ ముంపు బాధితుల కోసం కేటాయించిన 280 ఎకరాల పునరావాస లేఅవుట్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కమిషనర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేసి బాధితులకు ప్లాట్లు అప్పగించాలని సూచించారు. పునరావాస కేంద్ర సరిహద్దు వివాదాల పరిష్కారానికి జడ్చర్ల తహసీల్దార్, ల్యాండ్ సర్వే ఏడీ క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పనుల కోసం ప్రభుత్వం వారం రోజుల్లో రూ.3 కోట్లు విడుదల చేయనున్నందున విద్యుత్ స్తంభాల ఏర్పాటును వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఆర్అండ్‌బీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, పునరావాస కేంద్రంలోని గుడుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

కోయిల్‌సాగర్ భూసేకరణపై నివేదిక కోరిన కమిషనర్

కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ సమస్యలపై కమిషనర్ శివకుమార్ నాయు డు అధికారులతో చర్చించారు. ఈ అంశంపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డిని ఆదేశించారు.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఇంకా 13.5 ఎకరాలు సేకరణ

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్ఐఎస్) కోసం అవసరమైన 105 ఎకరాల్లో ఇప్పటివరకు 90.5 ఎకరాలు సేకరించగా, ఇంకా 13.5 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.
రాజీవ్ భీమా ప్రాజెక్టుకు సంబంధించి ఒక ఎకరం లోపు భూమి మాత్రమే సేకరించాల్సి ఉందని, ఎలాంటి పెండింగ్ సమస్యలు లేవని అధికారులు వివరించారు.
పీఆర్ఆర్ఎల్ఐ ప్రాజెక్టు కింద భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని చూస్తోందని, నిర్వాసితుల పునరావాసం మరియు భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, ఆర్డీఓ నవీన్, భూ సర్వే రికార్డుల శాఖ ఏడీ అశోక్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్, మిషన్ భగీరథ, జడ్చర్ల తహసీల్దార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో వైద్య సేవలను అందిస్తున్న గ్రామీణ వైద్య మిత్రులు (ఆర్ఎంపి పి.ఎం.పి ) ల సేవలు అభినందనీయం

ప్రముఖ శ్రీ వైద్యా నిపుణులు డాక్టర్ ప్రీతి రెడ్డి




నారాయణపేట ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ప్రీతి రెడ్డి అన్నారు బుధవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గ్రామీణ వైద్య విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని స్త్రీ సంబంధమైన వ్యాధుల గురించి అవగాహనను కల్పించారు,
మరియు నివారణ చర్యల గురించి వివరించారు స్నేహ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలను అందించాలని వైద్య మిత్రులకు సూచించారు .
ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితులలో గుండెపోటు వచ్చిన రోగికి కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్ ( సిపిఆర్) చేసే విధానాన్ని దృశ్యరూపకంగా డాక్టర్ ప్రణవ్ రెడ్డి డాక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్య సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు, కార్యదర్శి జమీర్ భాష, కోశాధికారి కాశీం ,ఉపాధ్యక్షులు వెంకట్రాములు ,చింతలయ్య మరియు గ్రామీణ వైద్య మిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

**– కాంప్లెక్స్ హెచ్ఎంలు, కుక్ కమ్ హెల్పర్లకు డీఈఓ విజయకుమారి శిక్షణ**



మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ క్రమం తప్పకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి సూచించారు. బుధవారం స్థానిక బి.ఎడ్ కళాశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్లు (సీసీహెచ్) కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో వంటగది, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు వేడి వేడి భోజనం వడ్డించాలని ఆమె సూచించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ప్రతిరోజూ భోజనం చేసిన విద్యార్థుల సంఖ్యను యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.
రుచికరంగా, నాణ్యమైన భోజనాన్ని ఎలా తయారు చేయాలి, ఎలా వడ్డించాలి అనే అంశాలపై శిక్షణ పొందిన కుక్ కమ్ హెల్పర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, వంట సిబ్బందికి జూన్ 11న శిక్షణ అందించాలని డీఈఓ తెలిపారు.
ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా వెంకట్రాములు జీహెచ్ఎం, శ్రీనివాస్, బి. వెంకట రాఘవ పాల్గొన్నారు. జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ పట్టణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను పరిశీలించారు. భారత ఎన్నికలసంఘం ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత,భద్రత,నిబంధ అమలును నిర్ధారించే ఉద్దేశంతో తనిఖీ నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లు,వీవీ ప్యాట్ యంత్రాలు ఇతర ఎన్నికల సామగ్రి నిల్వ గదులను కలెక్టర్ పరిశీలించి ప్రతి గదిలో భద్రతా ఏర్పాట్లు,నిల్వ విధానం,రికార్డుల నిర్వహణ,సీల్ పరిస్థితి అంశాలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకుని గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని,సీసీ కెమెరాలు ఇరవై నాలుగు గంటలూ నిరంతరాయంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని,వాటి పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలని ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు ఇతర ఎన్నికల సామగ్రికి తేమ,దుమ్ము, సాంకేతిక లోపాలు,ఇతర కారణాల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల సామగ్రి నిర్వహణ ప్రక్రియలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేయాలని, భద్రతా ప్రమాణాలు ఎల్లప్పుడూ పాటించడంతో పాటు,గోడౌన్ నిర్వహణలో పారదర్శకతను కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు.తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు,వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల శాఖ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

కృష్ణారావు సమావేశంలో మాట్లాడారు,నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3500 ఇండ్లు ఈ యొక్క నియోజకవర్గానికి కేటాయించడం జరిగింది అని తెలియజేసినారు.
అందులో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటీకి 590 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా అందులో మంజూరుఅయినటువంటి ఇండ్లలో దాదాపుగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగింది. అదేవిధంగా లబ్ధిదారులతో మంత్రి స్వయంగా మంత్రి పాల్గొన్నారు.
పేదవారు నిర్మించుకోవాలన్న ఇండ్ల నిర్మాణం ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా నెరవేర్చినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు,
అదేవిధంగా ఆర్థిక స్తోమత లేక ఇండ్ల నిర్మాణం చేసుకోనటువంటి వారికి ప్రభుత్వం ద్వారా మరియు బ్యాంకుల ద్వారా సహాయం అందించే విధంగా ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని లబ్ధిదారులకు వివరించారు. ఎవరైతే ఆర్థిక స్తోమత లేనటువంటి వారు ఇల్లు నిర్మాణం చేసుకోవాలనుకుంటే వారి కలను నెరవేర్చడం కోసం కాంట్రాక్టర్ల ద్వారా ఇంటి నిర్మాణం చేపిస్తానని మంత్రి సభలో మాట్లాడారు,గ్రామస్థాయిలో మున్సిపాలిటీలలో ఎక్కడా కూడా లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటూ, ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ దేవ సహాయం మరియు హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్. మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం. మున్సిపల్ వైస్ చైర్మన్ రహీం పాష. మున్సిపల్ కమిషనర్ శంకర్. ఆర్డీవో బన్సీలాల్. ఎంపీడీవో వెంకట్రావు. తహసీల్దార్ మాధవి. గ్రామాల ప్రజాప్రతినిధులు. మాజీ ప్రజా ప్రతినిధులు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు. నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

## -70 ఇండ్లకు మెరుగైన విద్యుత్ సౌకర్యం

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 10:
గోపాల్ దిన్నే గ్రామం ఇటిక్యాల మండలం జోగులాంబ గద్వాల జిల్లాఎస్సీ కాలనీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమం అనంతరం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ప్రారంభించారు.ఎస్సీ కాలనీలోని సుమారు 70 ఇండ్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు సింగిల్ ఫేజ్ లైన్‌పై 25 కేవీఏ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను పూజా కార్యక్రమాలు చేసి ప్రారంభించారు.గతంలో తక్కువ వోల్టేజ్,తరచూ విద్యుత్అంతరాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసులకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా ఉపశమనం లభించనుంది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ సరఫరా మరింతమెరుగుపడటంతో పాటు గృహ వినియోగదారుల సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై ఎస్సీ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సర్వరెడ్డి,ఎంపీ.ఓ.సునీల్,అగ్రికల్చర్ ఏఈఓ జెనిఫర్,ఉప సర్పంచ్ మరియమ్మ,అనంత రెడ్డి,బుజ్జి రెడ్డి,రామకృష్ణ రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,రంగస్వామి,యుగంధర్ గ్రామ పెద్దలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జ్ఞానచైతన్య రథయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)
మహనీయుల ఆశయ సాధనకు ఏర్పాటు చేసిన జ్ఞాన చైతన్య రథయాత్రను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలసాధన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని మహనీయుల ఆశయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం రథయాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు.యువతలోజ్ఞానం,చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,రాజకీయ నాయకులు,సర్పంచ్లు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి కింద గుడిసె భద్రతా నిబంధనలు గాలికొదిలినట్టేనా

-రైల్వే బ్రిడ్జి కింద గుడిసె.. అధికారుల దృష్టికి రాలేదా?

-రాయచూర్ రైల్వే లైన్ కింద అనధికార నిర్మాణంపై స్థానికుల ఆందోళన

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 10:
గద్వాల పట్టణ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో రాయచూర్ రైల్వే లైన్ కింద ఓ పండ్ల వ్యాపారి గుడిసె ఏర్పాటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా ఉదయం వచ్చి సాయంత్రం వరకు పండ్ల వ్యాపారం నిర్వహించే ఆయన,ఇటీవల అక్కడే తాత్కాలిక గుడిసె నిర్మించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.రైల్వే బ్రిడ్జిలు,రైల్వే లైన్ల పరిసర ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా అనధికార నిర్మాణాలు, శాశ్వత లేదా తాత్కాలిక నివాసాలు,వ్యాపార కార్యకలాపాలపై పలు నిబంధనలు అమలులో ఉంటాయి.అయినప్పటికీఈ ప్రాంతంలో గుడిసె ఏర్పాటు కావడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
"మొదట వ్యాపారం మాత్రమే చేసేవారు. ఇప్పుడు గుడిసె కూడా ఏర్పాటు



చేసుకోవడంతో భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలకు దారితీసే అవకాశం ఉంది"అని కొందరుఅభిప్రాయపడుతున్నారు.రైల్వే వంతెన కింద ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు,ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యత ఎవరిదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.
ఈ నేపథ్యంలో సంబంధిత రైల్వే అధికారులు,రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఏమైనా నిర్మాణాలు ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# బిజినపల్లి మండలంలో కొనసాగిన ప్రజా పాలన బస్సు యాత్ర

-వందలాదిగా హాజరైన కాంగ్రెస్ అభిమానులు
-మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంమే
-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



బిజినపల్లి : జూన్ 10 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లు రవి చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి నివేదిన బస్సు యాత్ర బుధవారం బిజినపల్లి మండలంలో కొనసాగింది.ఈ సందర్భంగా బస్సు యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేనప్పటికీ ప్రజలను కలిసేందుకు ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రజా క్షేత్రంలో ప్రజల,నియోజకవర్గ సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి మండలాన్ని బస్సు యాత్ర ద్వార కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా చూసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడిపై,కార్యకర్తపై ఉంటుందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల్ అధ్యక్షుడు మిద్దె రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,మహిళలు, యువత,రైతులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

## డిఎస్పీ నల్లపు లింగయ్య

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యం.

నారాయణపేట ప్రతినిధి జూన్ 10 (ప్రజా జ్యోతి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ టీం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త అధికారులు, విద్యార్థులు కలిసి నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల బారిన పడి అనంతరం డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చిన సుమారు 20 మంది యువకులతో కలిసి అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ... యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్ఫోర్స్మెంట్ మరియు అవగాహనతో డ్రగ్స్ ను నియంత్రించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు.డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చిన యువకులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, వారి అనుభవాలను ఇతరులతో పంచుకుని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహనకల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.
మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించినట్లు తెలిపారు. యువత తమ శక్తి, సామర్థ్యాలను విద్య, ఉపాధి, క్రీడలు మరియు సమాజ సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా, ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంలో పాల్గొంటున్నట్లు గమనించినా వెంటనే టోల్ ఫ్రీ 1908 లేదా డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, హాయ్ విజయ్ భాస్కర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపద కుమార్ సింగ్, డాక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్.ఎం.ఓ రాఘవేందర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఆంజనేయులు, శివ శంకర్, శిరీష, ఈగల్ ఫోర్స్ టీం, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, డి-అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ హాజరుకు గ్రామ సభ షరతా

## -మొగలి రావులచెరువులో ఉపాధి హామీ కూలీలపై ఒత్తిడి చేస్తున్న గ్రామ అధికారులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 10:**
మొగలీ రావులచెరువు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు బుధవారం జరిగిన గ్రామ సభకు హాజరైతేనే మస్టర్‌లో హాజరు నమోదు చేస్తామని గ్రామ సర్పంచ్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పినట్లు కూలీలు ఆరోపిస్తున్నారు.దీంతో కూలీల్లో ఆందోళన నెలకొంది.రోజువారీ కూలీపై ఆధారపడి జీవిస్తున్న తమను గ్రామ సభలకు బలవంతంగా హాజరుకావాలని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు చేసిన రోజులకు సంబంధించిన హాజరు నమోదు చేసి,ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని చెల్లించాల్సి ఉండగా, గ్రామ సభకు హాజరును షరతుగా పెట్టడం నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొంటున్నారు.ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు వారు చేసిన పనికి అనుగుణంగానే వేతనం చెల్లించాల్సి ఉంటుందని,ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడాన్ని హాజరుతో ముడిపెట్టకూడదని పలువురు



అభిప్రాయపడుతున్నారు.గ్రామ సభలు ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కోసం నిర్వహించినప్పటికీ, వాటికి హాజరు కాకపోతే ఉపాధి హామీ హాజరు వేయబోమని హెచ్చరించడం పేద కూలీలపై ఒత్తిడి తీసుకురావడమేనని ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి,వాస్తవ పరిస్థితులను పరిశీలించి,ఉపాధి హామీ కూలీల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామంలోని కూలీలు కోరుతున్నారు.

## మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**మల్దకల్ జూన్ 10(ప్రజా జ్యోతి):**
మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఈరోజు ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కళాశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తోందని తెలిపారు. అలాగే అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు సమర్థవంతమైన బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా విశాలమైన,ఆహ్లాదకరమైన తరగతి గదులతో పాటు బోధనలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గ్రీన్ బోర్డులు,డిజిటల్ టీవీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుభ్రమైన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల మానసిక,శారీరక వికాసం కోసం ప్రతిరోజూ యోగా,క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



పేర్కొన్నారు.ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.అలాగే మండలంలోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొంది ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు,విద్యావంతులు,మీడియా ప్రతినిధులు కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు,రామాంజనేయులు గౌడ్,భాగ్యలక్ష్మి,గోవర్ధన్‌శెట్టి,మాధురి,రాఘవేంద్ర,శ్రీకాంత్,సుధాకర్,రంగని ్వామి,ఇష్తికర్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం

### డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట ప్రతినిధి జూన్ 10 (ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా సింగారం గ్రామంలోని మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన గ్రామసభకు డీఎస్పీ నల్లపు లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై అర్వి అల్వి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన, మహిళల భద్రత, గ్రామ శాంతిభద్రతలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ... గ్రామాల్లో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే ఆ గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో, చట్టాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.అరవి అల్వి క్షేమంగా చేరుకోండి... జీవించండి భాగంగా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించిన ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, నారాయణపేట జిల్లాలో కూడా వందకు పైగా ప్రాణనష్టాలు సంభవిస్తున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు.

మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్న డీఎస్పీ, అటువంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించేందుకు త్వరలో “మన గ్రామం--మన పోలీస్” కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పోలీస్ వాల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో గ్రామానికి సంబంధించిన నేర సమాచారం, అత్యవసర పోలీసు ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల పెట్టె ( కంప్లైంట్ బాక్స్ ), క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఫిర్యాదులు అందించే సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు వాల్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.మత్తు పదార్థాల నిర్మూలనపై మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు సమాజాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి మొక్కలు పెంచినా లేదా మత్తు పదార్థాల వ్యాపారంలో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వ్యక్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిలిపివేయబడే అవకాశం ఉందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, అభివృద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు.

మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డీఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లపై లైంగిక వేధింపులు లేదా అత్యాచారాలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇలాంటి ఘటనలను దాచిపెట్టేందుకు లేదా రాజీ చేసేందుకు ప్రయత్నించే వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బాసర ట్రిపుల్ ఐటీలో ఉచిత సీటు సాధించిన విద్యార్థిని కళ్యాణిని, ఆమె తల్లిదండ్రులు అంశావతి, కుమార్లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని విద్యార్థులందరూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళా సమైక్య భవనం ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచే బాధ్యత గ్రామ ప్రజలందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళా సమైక్య సంఘం సభ్యులు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత తెలంగాణ మనందరి ధ్యేయం




**నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో ఏర్పాటు చేసిన “డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం” అనే కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు
పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు డ్రక్స్ బారిన పడకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదేఅని వారికి మంచి భవిష్యత్తునివ్వాలని,సమాజంలో వారి గౌరవం పెరిగేలా దిశా నిర్దేశాలు చేసారు.ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు,అమ్ముతున్నట్టు లేదా రవాణా చేస్తున్నట్లు,గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు తెలిసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.గ్రామ, పట్టణ ప్రాంతాల యువకులు డ్రగ్స్ నిర్మూలనలో ముందు వరుసలో ఉండాలన్నారు.కార్యక్రమంలో డీఎస్పీ బుచ్చయ్య,డిఎస్పి బుర్రి శ్రీనివాస్,సిఐ అశోక్ రెడ్డి,ఎస్సై గోవర్ధన్,ఈగల్ టీమ్ ఎస్సై రామ్ లాల్,ఆటో డ్రైవర్స్,లారీ డ్రైవర్స్,పాన్ షాప్,మెడికల్ షాప్ యజమానులు,పోలీస్
సిబ్బంది పాల్గొన్నారు.

## నట సింహం నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు

**కొల్లాపూర్ జూన్ ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణంలో నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలయ్య బాబు ఫ్యాన్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బ్రహ్మానంద రెడ్డి గారి సమక్షంలో కొల్లాపూర్ విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు. బ్రేడ్స్.పంచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలయ్య ఫ్యాన్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కళామతల్లి ఆశీస్సులతో. బసవతారక రాముల దీవెనలతో 66 ఏళ్ల వయసులో సినీ రంగంలో సంచల మైన రికార్డులు సృష్టిస్తూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో తన పేరును నమోదు చేసుకుని ఐదు దశాబ్దాలుగా చిత్రా రంగంలోనూ. బసవతార కమ్మ ఆసుపత్రి ద్వారా పేదలకు వైద్య సహాయము అందిస్తూ అలాగే విపత్తులు జరిగినప్పుడు ధన సహాయం చేస్తూ మూడు పదాలు హిందూపూర్ ఎమ్మెల్యేగా గెలుస్తూ హైట్రిక్ సాధించి హిందూపురం నందమూరిపురం గా మార్చుకొని పేద ప్రజలకు అండగా నిలిచి న పద్మభూషణ్. నరసింహ నందమూరి బాలకృష్ణకు అభిమానుల అయినందుకు గర్వపడుతున్నామని. బాలకృష్ణ జన్మదిన మాకు పర్వదినం అని రానున్న కాలంలో మరెన్నో సంక్షేనాలు సృష్టిస్తూ ప్రజల హృదయాల్లో నిలవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అభిమాన సంఘం ప్రధాన కార్యదర్శి. కొల్లాపూర్ బాలకృష్ణ ఫ్యాన్స్ వ్యవస్థాపకులు గున్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో
గోవింద్ గౌడ్. పేపర్ ఖాదర్ పాషా. గోపి.బి. కురుమయ్య.ఆటో కురుమయ్య. లెజెండ్ భాస్కర్. కుడికిల్లనిరంజన్. మధు. బ్యాంకుశంకర్. కల్వరాల విష్ణ.మేస్త్రి బాలయ్య. వారితో పాటు ఉన్నారు.



# మీనాక్షి నటరాజన్  నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 10 (ప్రజా జ్యోతి)**

టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జ్  మీనాక్షి నటరాజన్ గారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో బ్లాక్ డే నని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఅర్ భవన్ లో వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ లను పోటీ చేయనీయకుండా ఎన్నికల బరిలోనే అడ్డుకునే ధోరణి అవలంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.

మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ కుంభం శివకుమార్ రెడ్డి గారిపై 2022లో తప్పుడు ఆరోపణలతో నమోదైన కేసును, మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ తిరస్కరణకు కారణంగా చూపిస్తూ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, దురుద్దేశపూర్వకమైనది. కుంభం శివకుమార్ రెడ్డి గారిపై నమోదైన కేసులో దర్యాప్తు అనంతరం కోర్టుకు పోలీసులు సమర్పించిన ఫైనల్ రిపోర్టులో ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని పేర్కొన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ మహిళ ఈ కేసును అడ్డం పెట్టుకొని కుంభం.శివకుమార్ రెడ్డి గారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పరిహారం ఇప్పించాలని కోరుతూ మీనాక్షి నటరాజన్ మరియు ఇతరులను ప్రతివాదులుగా చేర్చారన్నారు. ఈ కేసులో మీనాక్షి నటరాజన్ గారు కోర్టు కు వివరణ కూడా ఇచ్చారన్నారు. ఈ కేసును అడ్డం పెట్టుకుని మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ తిరస్కరణ చేయడం, బిజెపి నాయకులు సమర్థించే ప్రయత్నం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు.

కేవలం కోర్టు ప్రక్రియలో ఒక రెస్పాండెంట్‌గా మీనాక్షి నటరాజన్ గారు ఉన్నారని, దానిని క్రిమినల్ కేసు ఉన్నట్లుగా చిత్రీకరించడం చట్టపరంగా సరైనది కాదన్నారు. మీనాక్షి నటరాజన్ గారిపై అసలు ఎటువంటి క్రిమినల్ కేసే లేదన్నారు. అయినప్పటికీ ఆమెకు పూర్తి వివరణ ఇచ్చే అవకాశం కల్పించకుండా, సహజ న్యాయ సూత్రాలను పక్కనబెట్టి నామినేషన్‌ను తిరస్కరించడం అనేక సందేహాలకు తావిస్తోందన్నారు.

నామినేషన్ తిరస్కరణ చర్య ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేయాలనే విష రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు.ఎన్నికలు పోటీ ద్వారా గెలవాలి గానీ, పరిపాలనా వ్యవస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను పోటీ నుంచే తప్పించే ప్రయత్నాలు



ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తాయన్నారు.ఈనాడు దినపత్రిక మరియు పలు ఛానెళ్లలో ప్రచురితమైన కథనంలో మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ తిరస్కరణకు కుంభం శివకుమార్ రెడ్డి గారి కేసే కారణమని పేర్కొనడం పూర్తిగా నిరాధారమైనది, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంగా మేము భావిస్తున్నాము. వాస్తవాలను ధృవీకరించకుండా ఇటువంటి కథనాలు ప్రచురించడం బాధ్యతాయుత జర్నలిజానికి విరుద్ధమని, ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన మీడియా సంస్థలు ఊహాగానాలు, అసత్య ప్రచారాలు చేయడం పై సంబంధిత కథనంపై ఈనాడు యాజమాన్యం మరియు మిగతా టీవీ ఛానెల్స్ యాజమాన్యాలు వెంటనే వివరణ ఇవ్వాలని వాస్తవాలను ప్రచురించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో తమ నాయకుడి ప్రతిష్టకు జరిగిన నష్టంపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి.గౌస్,కోట్ల.రవీందర్ రెడ్డి,మనోహర్ గౌడ్,సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,రాజేష్ ఘూట్, రవితేజ,వెంకు గౌడ్,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సర్పంచులు వెంకటరెడ్డి,లక్ష్మణ్ నాయక్,నర్సింహా, చిట్టెం. దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,జనార్దన్ గౌడ్,అనంద్,పల్ల అనిల్, తదితరుల్గున్నారు.

11

# ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం అవసరం

## అదనపు కలెక్టర్ మధుమోహన్

**గద్వాల జూన్ 10(ప్రజా జ్యోతి):**

ఓటరు జాబితా సమగ్ర సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–ఎస్ఐఆర్)ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల(బీఎల్ఏలు) నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.మృతి చెందిన ఓటర్లు,బోగస్ ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడంతో పాటు అర్హులైన ప్రతి ఓటరు పేరు ఎలక్టోరల్ రోల్‌లో ఉండేలా ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు.ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ,ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు.ఈ నెల 25వ,తేదీ నుంచి జూలై 24వ,తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలో ఇంటింటికీ



వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి,సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని చెప్పారు.అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల,గద్వాల తహసీల్దార్ హరికృష్ణతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న అధికారులకు సన్మానం

మల్దకల్ జూన్ 10(ప్రజా జ్యోతి):జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి,టైపిస్టు రెహమాన్ బదిలీపై వివిధ మండలాలకు వెళ్లారు. బుధవారము మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్లో వీడ్కోలు పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.దీర్ఘకాలికంగా పని చేస్తూ వెళుతున్న అధికారులు ప్రతి ఒక్కరికి బదిలీలు ఉండడం సహజమేనని పలువురు అన్నారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి మాబి బదిలీపై వెళుతున్న ఆమెకు శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళుతున్న అధికారులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.మల్దకల్ కార్యదర్శిగా అర్జున్ బదిలీపై వచ్చిన సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలయ్య,కాజమీర్,లక్ష్మణ్ నాయక్,రాఘవేంద్ర గౌడ్,బసిరెడ్డి,భాస్కర్,శివన్న, రేణుకరి,టైర్డ్ సూపర్డెంట్ రాజశేఖర్,కుర్తి రావులచెరువు సర్పంచ్ భగవంతు,కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్.దావుద్ సులేమానికి స్వాగతం పలికిన విద్యార్థులు



**నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలనూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన డా.దావూద్ సులేమాని మహమ్మద్ కు కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.గతంలో మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ విధులు నిర్వహించిన ఆయనను పరిపాలనా అనుభవం ఉందని ఆయన నాయకత్వంలో విద్యా ప్రమాణాలు,పరిశోధన కార్యక్రమాలు మరింత అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత రాజకీయ చరిత్రలో ఒక అరుదైన ఘట్టం



**కొల్లాపూర్ జూన్ 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ నేతలు.భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ నిలిచిన సందర్భంగా ఆయన దీర్ఘాయుష్షు ఆయురారోగ్యాలతో దేశానికి మరింత కాలం సేవలందించాలని కోరుతూ కొల్లాపూర్ లోని రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు బీజేపీ కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతూరినారాయణ.

కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్  సందు రమేష్ కొల్లాపూర్ అసెంబ్లీ  కన్వీనర్ మేకల శ్రీనివాస్ యాదవ్ ఒరే శేఖర్, సీనియర్ నాయకులు బజరంగ్ దళ్ పురేందర్, కర్తల కృష్ణ, శ్రీరామ్ యాదవ్ శీను నాయక్  బొమ్మరిల్లు భాస్కర్ గారు నవీన్. భరత్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.4,399 రోజుల సేవ.140 కోట్ల భారతీయుల విశ్వాసం.12 సంవత్సరాల పరివర్తనాత్మక నాయకత్వం.వికసిత భారత్ దిశగా భారత ప్రస్థానం మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షిద్దాం.

# అటవీ ప్రాంతంలో జెసిబి తో మట్టి తోలకాలు జరిపితే చర్యలు తప్పవు

**కొల్లాపూర్ జూన్ 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంత సరిహద్దుల వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు జరపరాదని సంబంధిత జెసిబి యజమానులు మరియు నిర్వాహకులకు అటవీ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.

అటవీ భూములు మరియు అటవీ సరిహద్దులను పరిరక్షించే ఉద్దేశ్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అడవి సరిహద్దుల వద్ద ఎలాంటి మట్టి తవ్వకాలు, భూమి చదును పనులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు చేపట్టరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కొల్లాపూర్ రేంజ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎఫ్ ఆర్ ఓ సంబంధిత జె సి బి యజమానులను హెచ్చరిస్తూ, భవిష్యత్తులో అటవీ ప్రాంతాలకు నష్టం కలిగించే విధంగా ఎలాంటి పనులు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

వడ్డేపల్లి జూన్ 10(ప్రజా జ్యోతి):వడ్డేపల్లి మండలం వెంకట్రాం నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాసుల గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా పంచాయతీ కార్యదర్శి,మహిళా పోలీసు సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు హాజరై ప్రభుత్వ పథకాలు,గ్రామాభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు.సభలో మహిళల భద్రత,సైబర్ నేరాల నివారణపై మహిళా పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు,గృహ హింస,సైబర్ మోసాలకు సంబంధించిన ఫిర్యాదులను డయల్-100,1091టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా తెలియజేయవచ్చని సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా,డ్రైనేజీ సమస్యలపై గ్రామస్తులు తమ వినతులను సభ దృష్టికి తీసుకువచ్చారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల ఉపాధి కల్పన,వేతనాల చెల్లింపు,పనిస్థలాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. వ్యవసాయ రంగంలో నేల ఆరోగ్య పరీక్షలు,సేంద్రియ ఎరువుల వినియోగం,రైతు వేదికల ద్వారా అందుతున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించారు.అలాగే యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని పోలీసులు సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసుల గౌడ్ మాట్లాడుతూ,"గ్రామసభ ప్రజాస్వామ్యానికి పునాది.ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలం.గ్రామస్తులు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడించాలి.పంచాయతీ తరపున వాటి




పరిష్కారానికి కృషి చేస్తాం.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటాం.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా,డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం"అని పిలుపునిచ్చారు.పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి గత గ్రామసభ తీర్మానాల అమలు పురోగతిని సభలో వివరించి వినిపించారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి రిజిస్టర్‌లో నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టీ.గీత,పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి,ఏఈఓ విమల, గ్రామ పోలీసు అధికారి సృజన,ఆశా కార్యకర్త వీరమ్మ,కొంకల బడే సాబ్,వార్డు సభ్యులు హెచ్.కళ్యాణ్,సి.జయరాముడు తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు అధికసంఖ్యలో హాజరై,గ్రామసభను విజయవంతం చేశారు.


# పుట్టపాగ మహేందర్ నాథ్ సేవలు ఆదర్శనీయం

**-నీతి-నిజాయతీకి మారుపేరు మహేందర్ నాథ్**

**-బి.ఆర్.ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి**

నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)

మాజీ మంత్రి స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ శతజయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బుధవారం బాబు జగ్జీవన్ రావు కమ్యూనిటీ హాల్ వద్ద బిఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి మహేంద్రనాథ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం నాగం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మహేందర్ నాథ్ సేవలను కొనియాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలస్థాపించి పేద విద్యార్థును డాక్టర్లుగా,లాయర్లుగా,ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన మహానాయకుడనినీతి,నిజాయితీకి ఆయన పేరును మారుపేరుగా పిలుస్తారని అన్నారు.పటేల్,పట్వారి వ్యవస్థనురూపుమాపడానికి ఎంతగానో కృషి చేశారని నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన గొప్ప



నాయకుడని మహేందర్ నాథ్ స్ఫూర్తితోనే మా తండ్రి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డివిద్యా,వైద్య రంగంతో పాటు వివిధ రంగాలలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేశారని,ప్రతి సంవత్సరం ప్రభుత్వలాఛనాలతో మహేంద్ర నాథ్ జయంతిని నిర్వహించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు అర్థం రవి,బి. లక్ష్మయ్య,అర్జునయ్య,బాలా గౌడ్,రాజవర్ధన్ రెడ్డి, భీమయ్య,పెంటయ్య గౌడ్,శంకర్,భీముడు,విష్ణు చారి,సత్యం,వెంకటేష్,అహమద్ పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

## :అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల జూన్ 10(ప్రజా జ్యోతి)**

:గ్రామీణ యువతులు,మహిళలను నైపుణ్యవంతులైన స్వయం ఉపాధి దారులుగా,సూక్ష్మ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యూనియన్ ఆర్‌సెటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మగ్గం వర్క్,ఎంబ్రాయిడరీ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. బుధవారం గద్వాలలోని ఆర్‌సెటీ కేంద్రంలో మగ్గం వర్క్,ఎంబ్రాయిడరీ కళల్లో ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన కొత్త బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,మహిళలు, యువతులు కేవలం నైపుణ్యాలను నేర్చుకోవడమే కాకుండా భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలతో అనుసంధానమై విజయవంతమైన సూక్ష్మ వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.శిక్షణ పూర్తైన అనంతరం పరిశ్రమల శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు,సబ్సిడీలు,పారిశ్రామిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్.శ్రీనివాసరావు,యూనియన్ బ్యాంక్ ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ రాముడు,యూనియన్ ఆర్‌సెటీ డైరెక్టర్ డి.ఎం.శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

## తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య




నారాయణపేట ప్రతినిధి జూన్ 10 (ప్రజా జ్యోతి)

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలను పెంచుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా కృషి చేద్దామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు తపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్య నిర్వాహకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. చాలా రోజులుగా ఎదురు చూస్తున్న పిఆర్సి కోసం ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించిన స్పందించడం లేదని పిఆర్సి సాధనకై ఉద్యమ బాటనే పట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అన్నీ మార్గదర్శకాలు విడుదల అయిన తర్వాతనే నాణ్యమైన వైద్యం అందించడం కోసంఉపయుక్తమైన హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ పలు పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర శాఖ ఇప్పటికీ 60 సార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శేర్ కృష్ణారెడ్డి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గుంపు బాలరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ మహిళా కన్వీనర్ నర్మద, జిల్లా బాధ్యులు భీమ్రెడ్డి, వెంకట్రాములు, నర్సిరెడ్డి అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు రవికుమార్, వసంత్ కుమార్, రమేష్, అమ్రేష్ సురేష్, నర్సింలు, నగేష్, అంజి, రవీందర్ నాయక్, రవివర్మ, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి

## సర్పంచ్ అల్వాల శిరీష

**మల్దకల్ జూన్ 10(ప్రజా జ్యోతి)**

మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు.స్పెషల్ ఆఫీసర్ బషీర్,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు.గ్రామసభలో గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన,అమలు,మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సీసీ రోడ్ల నిర్మాణం,మురుగు కాలువల ఏర్పాటు,మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టేందుకు తీర్మానాలు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా అల్వాల శిరీష మాట్లాడుతూ, పెద్దపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి ప్రజలందరి సహకారం అవసరమని,సమస్యల పరిష్కారానికి పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఆర్ఐ మహేందర్ మాట్లాడుతూ,ఓటరు జాబితా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.త్వరలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించే ప్రక్రియ చేపడతారని వివరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బషీర్,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఆర్ఐ మహేందర్,ఏఈఓ,ఏపీఎం,జీపీఓ, ఉపసర్పంచ్ లక్ష్మీనర్సింహ,వార్డు సభ్యులు శివ,కిష్టన్న,సుజాత,పావని వెంకటేష్,అంజనమ్మ సవారి,అంగన్‌వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు, యువకులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 74 పాఠశాలల్లో ప్రీ-ప్రైమరి తరగతులు

### –జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026--27 విద్యా సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని 74 ప్రాథమిక-ప్రాథమికోన్నత పాఠశాలలలో ప్రీ-
ప్రైమరీ తరగతులు ప్రారంభించబడున్నాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహణకు ఇన్‌స్ట్రక్టర్లు,ఆయాల నియామకం చేపడుతున్నట్లుతెలిపారు.దరఖాస్తులను సంబంధిత మండల విద్యాధికారి కార్యాలయాలలో సమర్పించాలని,
దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 6 నుండి 15 వరకు ఉంటుందన్నారు.ఇన్‌స్ట్రక్టర్ అర్హతలు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలని,ప్రీ-ప్రైమరీ శిక్షణ,ఐజ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందనిఆయాలకు ఏడవ తరగతిలో ఉత్తీర్ణత ఉండాలని,
స్థానిక ఆవాస ప్రాంతానికి చెందిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని అటువంటిఅభ్యర్థులు లభించని పక్షంలో గ్రామ పంచాయతీ పరిధి అభ్యర్థులకు,తదుపరి అదే మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని,
గౌరవ భృతిగా ఇన్‌స్ట్రక్టర్కు నెలకు 8,000 వేలు, ఆయాలకు నెలకు 6,000 పనిచేసిన కాలానికి గౌరవభృతి "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా చెల్లించబడుతుందన్నారు.దరఖాస్తుల ఆధారంగా జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక నిర్వహించబడుతుందని ఇతర వివరాలకు
https://deonagarkurnool.weebly.com/
లో అదనపు వివరాల కోసం సంబంధిత మండల విద్యాధికారులను సంప్రదించాలని,మండలాల వారీగా మంజూరైన ప్రీ-ప్రైమరీ పాఠశాలలు 74
కాగా అచ్చంపేట 6,అమ్రాబాద్ 4,బల్మూర్ 3, బిజినపల్లి 7,చారకొండ 2,కల్వకుర్తి 6,కొడేర్ 2, కొల్లాపూర్ 3,లింగాల్ 2,నాగర్ కర్నూల్ 7,పదర1, పెద్దకొత్తపల్లి 8,పెంట్లవెల్లి,1,తాడూరు 4,తెల్కపల్లి 4,తిమ్మాజిపేట 5,ఉప్పునుంతలత 4,ఉర్కొండ 2, వంగూర్ 3 మొత్తం 74 తరగతులు ఉన్నాయని జిల్లా విద్యాధికారి తెలిపారు.

# 20,21వ వార్డుల అవగాహన సదస్సులకు ప్రజల నుంచి నిరాశాజనక స్పందన



**గద్వాల జూన్ 10(ప్రజా జ్యోతి):**
పట్టణంలోని 20,21వ,వార్డుల్లో నిర్వహించిన అవగాహన సదస్సులకు ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదు. మూడు వార్డులను కలిపి నిర్వహించిన ఈ కార్యక్రమానికి చాలా తక్కువ మంది హాజరుకావడంతో సభా ప్రాంగణంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.సదస్సుకు అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరైనప్పటికీ వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది.మూడు వార్డులను కలిపి నిర్వహించిన సమావేశానికి 20 మందికి కూడా హాజరు కాలేదని స్థానికులు పేర్కొన్నారు.ప్రజలకు కార్యక్రమంపై ముందస్తు సమాచారం సక్రమంగా అందించలేదని,అవగాహన కల్పించడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని కొందరు అభిప్రాయపడ్డారు. సమావేశం నిర్వహణలో సమయపాలన లేకపోవడం,ప్రజాప్రతినిధులకు చివరి నిమిషంలో సమాచారం ఇవ్వడం వంటి అంశాలు కూడా హాజరు తగ్గడానికి కారణమయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కొన్ని సదస్సులకు ఉన్నతాధికారులు,ముఖ్య ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల కూడా అసంతృప్తి వ్యక్తమైంది.ప్రజల సమస్యల పరిష్కారం,గతంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా కేవలం సమావేశాలకే పరిమితమవుతున్నారని కొందరు స్థానికులు ఆరోపించారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి,సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# మోది ఆర్థిక విధానాలతో దేశం అంధకారంలోకి

### – సామాన్య ప్రజలపై పెరుగుతున్న ధరల భారం : సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్






మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు పప్పులు, వంట నూనెలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని విమర్శించారు. "అచ్చే దిన్" పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జేబులకు చిల్లులు పెడుతోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, సామాన్యులపై మాత్రం పన్నుల భారం మోపుతూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరిగిపోతుందని విమర్శించారు. బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, కూరగాయల ధరలు మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయని పేర్కొన్నారు. 2014లో పెట్రోల్ ధర లీటరుకు సుమారు రూ.72 ఉండగా ప్రస్తుతం రూ.115కు చేరిందని, డీజిల్ ధర కూడా రూ.55 నుంచి రూ.103 వరకు పెరిగిందన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర 2014లో రూ.410 ఉండగా ప్రస్తుతం రూ.1240కు చేరిందని తెలిపారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు కూడా భారీగా పెరిగాయని పేర్కొన్నారు.సన్‌ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు గత పదేళ్లలో రెట్టింపయ్యాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూ పలు డిమాండ్లు వినిపించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ వస్తువులు అందించాలని, మార్కెట్లో నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ గౌడ్, డి. రాముడు, పి. సురేష్, ఆర్. అల్వాల్ రెడ్డి, ఎం. గోవర్ధన్, కే. పద్మావతి, బి. కృష్ణ యాదవ్, కౌన్సిల్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, బి. మహేష్, చాంద్ బాషా, భార్గవి, ఎండీ. ఖలీల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, మహిళ సమైక్య నాయకులు, పట్టణ, మండల శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసుల కట్టుదిట్టమైన సంకల్పం

### – యువతకు అవగాహన కల్పిస్తూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం

**మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర్ హాజరై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని ప్రతి వర్గం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, డాక్టర్ రంగా అజ్మీర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.



# జీజీహెచ్ మహబూబ్‌నగర్‌లో సీపీఆర్ అవగాహన, శిక్షణ కార్యక్రమం

మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్‌నగర్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీరా ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ సీపీఆర్ యొక్క ప్రాముఖ్యత, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి ప్రాణాలను కాపాడే విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో సీపీఆర్ నిర్వహించడం ద్వారా విలువైన ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు.
అలాగే సీపీఆర్ నిర్వహణకు సంబంధించిన ప్రాయోగిక శిక్షణను డాక్టర్ మహేశ్వర్ రెడ్డి వైద్యులు, ఇంటర్న్‌షిప్ వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బందికి అందించారు. సీపీఆర్ నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులు, జాగ్రత్తలు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు, ఎంబీబీఎస్ విద్యార్థులు, ఇంటర్న్ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయని వైద్యులు పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి

## – బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

జడ్చర్ల, జూన్ 10 ( ప్రజా జ్యోతి ) : రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మైసయ్య--శాంతమ్మ దంపతుల కుమారుడు శివకుమార్ మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం హైదరాబాద్ ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించిన డా. లక్ష్మారెడ్డి, శివకుమార్ ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి హెచ్ఓడీ డా. రాజేందర్‌ను అడిగి తెలుసుకుని, బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే మల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సోమ్లా నాయక్ తండాకు చెందిన ఫుల్ సింగ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి మేడిటిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను కూడా డా. లక్ష్మారెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడు త్వరగా



కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన డా. లక్ష్మారెడ్డి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ డా. కోడ్గల్ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, బి. అశోక్ గౌడ్, కరాటే శ్రీను, నర్సింహా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కనబడుటలేదు



**మా నాన్నను వెతికి పెట్టండి**

**తల్లిని కోల్పోయి తండ్రితో ఉంటున్నఐదేళ్ల చిన్నారి.వి.వాణిశ్రీ**

కొల్లాపూర్ జూన్ 10 ప్రజా జ్యోతి
కోడేరూ గ్రామానికి చెందిన వి.రాముడు ం/శీ వి.బాలయ్య వయసు 35 ఆదివారం 7-6-26 సాయంత్రం ఐదు గంటల నుండి కనిపియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ స్థానిక కోడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే అతనికి ఓ ఐదేళ్ల పాప తల్లిని కోల్పోయి తండ్రి దగ్గరే జీవిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు, రోజు ఎప్పటిలాగే ఊర్లోకి,పొలం పనులకు వెళుతూ తిరిగి ఇంటికి వచ్చే తండ్రి ఆరోజు ఇంటికి రాకపోవడంతో పాప నాన్న ఇంకా రాలేదని ఏడుస్తూ ఉండడంతో అది గమనించిన కుటుంబ సభ్యులు ఏక్కడ ఉన్నాడేమో! అని కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు సమాచారం ఇచ్చి వెతకడం మొదలుపెట్టారు.మరి ఇట్టి విషయంపై స్థానిక ఎస్సై తొందరగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి ఐదేళ్ల పాపకి తండ్రిని వెతికి పెట్టాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలి

**-ఎంపిడిఓ ఆదర్శ్ గౌడ్**

**-గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ప్రతాప్ రెడ్డి,**







**చిన్నంబావి జూన్ 10 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామసభలో గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి సమర్ధవంతమైన వేదికలుగా నిలుస్తాయని ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్, సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ప్రతాప్ రెడ్డి, పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ సందర్భంగా బుధవారం వెల్లటూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ప్రతాప్ రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామసభలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్ మాట్లాడిన అధికారులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పర్యావరణ అమలు, పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి అంశాల్లో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపా రు. గ్రామాభివృద్ధి ప్రజల స హకారంతోనే సాధ్య మవు తుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామా ల్లో భద్రత, ట్రాఫిక్ అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు గ్రామసభలో పచ్చదనం పెంపు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలు,సాగునీటి వసతులు, ఉపాధి హామీ పనులు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్ వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ విజయ కుమారి

## – పాఠ్యపుస్తకాల పంపిణీ, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం



**మహబూబ్‌నగర్, జూన్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకు కేంద్రాన్ని సందర్శించిన ఆమె అక్కడ నిర్వహిస్తున్న రికార్డులు, విద్యా కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రోగ్రెసివ్ యాక్టివిటీకి సంబంధించిన పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించి, వాటిని రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 15 నాటికి ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలని అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్‌కు ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో సీఆర్పీలు కె. శ్రీనివాసులు, వరలక్ష్మి, మొగులయ్య, గీతారాణి, కైసర్ జేబిన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ హరిత పాల్గొన్నారు.

# ఎల్ఐసి జడ్చర్ల బ్రాంచ్ ఏజెంట్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**జడ్చర్ల, జూన్ 10 ( ప్రజా జ్యోతి ) :**
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) జడ్చర్ల బ్రాంచ్ (షాద్‌నగర్ ఎస్ఓ) పరిధిలోని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా దూసకంటి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా కేతావత్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ మజార్ అహ్మద్, కోశాధికారిగా గట్టప్పగారి మల్లికార్జున్ ఎన్నికయ్యారు. అదేవిధంగా సలహాదారులుగా మల్లేపల్లి యాదవాచారి, కమల్ కిషోర్ శర్మ, డివిజనల్ ఉపాధ్యక్షుడిగా మర్రి సాయిరెడ్డి, డివిజనల్ సంయుక్త కార్యదర్శిగా దేపల్లి సురేష్ బాబు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తలకోల వెంకట్ రంగారెడ్డి, బ్రాంచ్ సంయుక్త కార్యదర్శిగా కోట్ల సత్యం, ప్రచార కార్యదర్శిగా కె.ఆర్. నరేష్, కార్యవర్గ సభ్యుడిగా ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎల్ఐసి జడ్చర్ల బ్రాంచ్ ఎస్‌బీఎం ఎల్. శంకర్, షాద్‌నగర్ ఎస్ఓ మేనేజర్ ఫణి భూషణ్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రవీందర్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అధికారులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏజెంట్ల సంక్షేమం మరియు సంస్థ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు.
తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఏజెంట్ల సమస్యల పరిష్కారం, సంక్షేమం, సంస్థాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో సర్పంచ్ భర్త దౌర్జన్యం







వంగూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో భాగంగా గ్రామ సమస్యల గురించి గ్రామ యువకులు మంద ప్రవీణ్ రెడ్డి ప్రశ్నిస్తే గ్రామ సర్పంచ్ భర్త ఎద్దుల నరేందర్ రెడ్డి వారిపై కుర్చీలు విసిరి వేయడం జరిగింది. గ్రామసభలో అధికారుల ముందే గ్రామ సమస్యల గురించి అడిగినందుకే కుర్చడంతో ఇరువర్గల మధ్య ఘర్షణ కాకుండా పోలీసులు రంగంలో దిగి సర్పంచ్ భర్తను నెట్టేసి సంఘటనలను సర్దుబాటు చేశారు. గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంద ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు.